అమృతాంజనివారి
త్రామరమందు
— అన్ని చర్మ వ్యాధులకు

ఆంధ్రపత్రిక

అమృతాంజనము

319653

The Andhra Patrika - Madras సంపుటం 45. సంచిక 178 FOUNDER: DESODHARAKA K NAGESWARA RAO సోమవారం 29-9-1958 Reg. No. M. 1118 4 పుటలు 7 నయాపైసలు

రైల్వేశాఖ సంజాయిషీ సంతృప్తికరంగా లేదు

లోక్‌సభకు అంచనాల సంఘం నివేదిక

న్యూఢిల్లీ, సెప్టెంబరు 27 తక్కువ ఖర్చు చెయ్యడానికి కారణాలనువి వరించుతూ రైల్వేశాఖ ఇచ్చిన సంజాయిషీ పూర్తిగా సంతృప్తికరంగా లేదనీ, సరయిన ప్రణాళిక అనేదేమీ లేకుండా డబ్బు ఖర్చుచెయ్యడం జరిగిందని ఆ సమాధానం సూచిస్తోందని లోక్‌సభ అంచనాల సంఘం తన నివేదికలో వివరించింది అంచనాల సంఘం సమర్పించిన నివేదికలలో ఇది 28 వ నివేదిక

1956-57 రైల్వే బడ్జెట్‌ను పరిశీలించి, రైల్వేశాఖ నిర్వహణ సందర్భంలో 28 వ నివేదికలో అంచనాల సంఘం చేసిన సిఫార్సులూ, ఆ సిఫార్సులపై ప్రభుత్వం చేసిన యేర్పాట్లను వివరించే నివేదికను లోక్‌సభకు అంచనాలసంఘం అధ్యక్షుడు శ్రీ బల్వంతరాయ్ మెహతా ఇవాళ సమర్పించారు

అంచనాల సంఘం 28 వ నివేదికలో ఇలా ఉన్నది: "బడ్జెట్ టోటాయింపులకంటే చాలా తక్కువ మొత్తాలను పెట్టించిన సందర్భాలు చాలావున్నవి. కనగా అనేక బడ్జెట్‌లలో చాలా సందర్భాలు ఇదేవిధంగా జరిగిన సమయం కొన్ని ఉన్నవి" అందుకు నిదర్శనగా కొన్ని సందర్భాలను నివేదికలో ఉదహరించారు

అందాల సంఘం సిఫార్సులలో వివరించిన 7 అంశాలకు ఏయే కారణాలవల్ల తక్కువ మొత్తాలను ఖర్చు చేయవలసివచ్చిందో వివరించే సంజాయిషీని రైల్వేశాఖ పంపించింది.

ఆ సమాధానాలపట్ల అంచనాల సంఘం అసంతృప్తి వెల్లడించింది ఇలా అందాలు కనబర్చడాలు తరచుపడి బడ్జెట్ మొత్తాలకంటే చాలా తక్కువ మొత్తాలను ఖర్చుచేసేస్థితి తలెత్తుతుండడం ఉండకూడదనుకుంటే ఒక పద్ధతిని ప్రకారం ఇంజనీరింగ్ ఎనుల అంచనాలను తయారుచేయవలసివచ్చిందని సూచించింది

అనవసరాలకంటే ఎక్కువ రవాణా సౌకర్యాలను ఏర్పాటు చేయడం అవసరమనీ, రెండవ పంచవర్ష ప్రణాళికాలంలోని మొదటి మూడు సంవత్సరాలూ రైల్వేశాఖకు ఎక్కువ మొత్తాలను ప్రణాళిక నిధాయక సంఘం కేటాయించడం అవసరమనీ 28 వ నివేదికలో అందాల సంఘం సూచించింది అయితే 1956-57 లో రైల్వేశాఖ అభివృద్ధి పథకాలకు రు 1460 కోట్లు ఖర్చును కేటాయించగా రు11998 కోట్లు మాత్రమే కేటాయించి కలిగి నందుకు అందాల సంఘం నిరాశను వెల్లడించింది.

పొగ పేటముల ఏర్పాటు ఖర్చులూ, బోల్టులను పొగ పేటములుగా మార్చేందుకు అయ్యేఖర్చులూ ప్రయాణీకుల సౌకర్యాల ఖర్చులతో చూపించబడ్డవి అందాల సంఘం సూచించింది

తేయాకుపై ఎక్సైజు సుంకం తగ్గింపు

ఎగుమతులను ప్రోత్సహించేందుకు

న్యూఢిల్లీ, సెప్టెం 27: జనపనార పరిశ్రమ ఉపయోగించే తేయాకుపై ఎక్సైజ్ సుంకం తగ్గించేనిమిత్తం, ఆర్థికశాఖ ఉపమంత్రి శ్రీ టి. ఆర్. భగత్ ఇవాళ లోక్‌సభలో బిల్లు ప్రతిపాదించారు ఈ బిల్లులో సూచించిన ప్రకారం ఎక్సైజ్ సుంకం తగ్గించినట్లయితే, సంవత్సరం మొత్తంమీద ప్రభుత్వానికి రు 1½ కోట్లు నష్టం వస్తుందనీ, బిల్లును ఆమోదించినట్లయితే, సుంకం రేటు తగ్గింపు అమలులోకి వస్తుందని శ్రీ భగత్ చెప్పారు

తేయాకు ఎగుమతి వ్యాపారాన్ని ప్రోత్సహించడమే ఈ బిల్లు ఉద్దేశ్యం

విదేశాలకు ఎగుమతిచేసినా, దేశీయ మార్కెట్‌లో విక్రయించినా సరే ప్రతి కిలో తేయాకుపైనా, ధరనుబట్టి సంబంధంలేకుండా ఎక్సైజ్ సుంకం విధించడమనేది ప్రస్తుతం అమలులో ఉన్నది

పౌరవారు అభివృద్ధి కేంద్ర సలహా సంఘం

గుడివాడ, సెప్టెంబరు 20 : పూర్తయిన సమూహాభివృద్ధి కేంద్ర సలహా సంఘ ప్రథమ సమావేశాన్ని ఇటీవల ఆ గ్రామంలో పార్లమెంటు సభ్యుడు శ్రీ మండలి వెంకటకృష్ణారావు ప్రారంభించారు. డిప్యూటీ కలెక్టరు శ్రీ యం. మధుసూదనరావు అధ్యక్షత హింలారు.

అభివృద్ధి కేంద్ర అధికారి శ్రీ జి. చలపతిరావు సభికులకు స్వాగతం చెప్పి అభివృద్ధి సంఘాల విధులను వివరించారు. శ్రీ కృష్ణారావు సభను ప్రారంభిస్తూ, సమూహాభివృద్ధి కార్యక్రమాలు గ్రామప్రజల ఆర్థికస్థితిని అభివృద్ధి చేసేందుకు నిర్వర్తియయ్యాయనీ, ప్రజలు అభివృద్ధికాశతో సహకరించిపని చెయ్యాలని హితవు చెప్పారు.

శ్రీ కమ్మలి అప్పారావు ఇతర అభివృద్ధి కేంద్రాల అధ్యక్షుల అనుభవాలు జరుగుతున్న కార్యక్రమాలను వివరించారు శ్రీ జి. చలపతిరావు పూర్వపు ఉద్యమ ప్రాముఖ్యాన్ని తెల్పారు

ఈ సందర్భంలో ఏర్పాటయిన వ్యవసాయ ప్రదర్శనను శ్రీమదాన కార్యక్రమాన్ని డిప్యూటీ కలెక్టరు ప్రారంభించారు అధికారులు అనధికారులు గ్రామ పెద్దలు పాల్గొన్నారు. సుమారు 800 మంది శ్రీమదానములో పాల్గొని రెండు ఫర్లాంగుల పొడవుగల కాలువను త్రవ్వి బజారు మెరక చేశారు.

పభాపంతరం హరిధాశాలలో సాయంత్రం సమావేశం జరిగింది. సంచాయతీ అధ్యక్షుడు శ్రీ ఘంటా కృష్ణమూర్తి పంచాయతీ సమర్పణ చేశారు.

(స్వ. వి)

కావలెను

శాల్వలకు నిరాటంకంగా పని చేయుటకు ఏకెంట్లు కావాలి నిజమైన అక్కడ ఉచితంగానూ మరియు కమీషనుపై పంపబడును.

GIRSON KNITTING WORKS,
LUDHIANA-(54)

నివేదిత స్థలాల అమ్మకం

మహాత్మాగాంధీరోడ్, సికింద్రాబాద్ పక్క కాలనీలలోనూ కాప్సు నెం 2010, C/o ఆంధ్రపత్రిక, మద్రాసు - 1 కు వ్రాయగోరదగినవి.

నిజాంపురం మునిసిపాలిటీ

1958-59 వ సం॥ రంగల పెట్టుపన్ని వెబినరీ వెబింగ్ పాయింటులు పట్టలు చేయుటకు కోరుచున్నవి. టెండర్లు యీ దినపత్రికలో ది 10-10-58 వ తేదీ పాయంకాలము 5 గం॥ల వరకు తీసుకొనబడును వివరములు ఆఫీసుపై తెలియజేయబడును.

ఆర్. రామానుజులనాయుడు,
స్పెషల్ ఆఫీసర్ & కమిషనర్.

చిట్ టెండరు నోటీసు

1. కింద వివరించిన టెండరు గోదావరి తూర్పు డివిజను ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు వారిచే 25-10-58 పాయంత్రం 5 గం. ల వరకు ధవళేశ్వరంలో వారి ఆఫీసులో తీసుకొనబడును.

2. పనిపేరు : కాకినాడలో ఆంధ్ర పారిపెల్లో స్కూలులో పరిశోధనాలయము, చిత్రలేఖనాలయము కట్టుట.

3. ధరావతు సొమ్ము : రూ 4500.

4. టెండరు ఫారము ఖరీదు :

రు 10-20 ; కాపీలు చేయబడును.

5. టెండరు ఫారము : నే. టు

6. టెండరు ఫారములు 15-10 58 నుండి గోదావరి తూర్పు డివిజను ఎగ్జిక్యూటివ్ ఇంజనీరువారి ఆఫీసులందు అమ్మబడును.

మూపరిం టెండింగ్ ఇంజనీర్,
ధవళేశ్వరం సర్కిలు.
ధవళేశ్వరం, 17-9-1958.

దక్షిణరైల్వే నోటీసు

పోస్టు ద్వారా పెర్తులు సీట్లు రిజర్వుచేసికొనే పద్ధతి

1958 అక్టోబరు 1 వ తేదీ నుండి మద్రాసు సెంట్రల్, మద్రాసు ఎగ్మూరు నివాసుల నుండి తమ ప్రయాణము ప్రారంభించు ప్రయాణికులకు, రిజర్వేషన్ కౌంటర్లన్నిటిలో ఆయా స్టేషన్ సూపరింటెండెంటు ప్రయాణపు ఛార్జీలు, రిజర్వేషన్ ఫీజు, మరియు యార్డుకు జ్యూరా కలిపించి, రిజర్వేషన్ పొందవచ్చును. రిజర్వేషన్ పనిని కలిగించవలసిన లేదా పటింగు లిస్టులో ప్రయాణికుని పేరు చేర్చబడవలసిన, స్టేషన్ సూపరింటెండెంటు ప్రయాణికునికి తెలియపర్చుచున్న రిజర్వు చేసిన రుసుము, రిజర్వేషన్ టిక్కెట్టు, ప్రయాణపు టిక్కెట్టు, ఆయా ఎన్క్వయరీ ఆఫీసులో ఇన్స్పెక్టరు వద్ద వుండును ప్రయాణికులు తమ ప్రయాణము ప్రారంభించుటకు ముందు వానిని తీసికొనవచ్చును పెయింటింగు లిస్టులో చేర్చియు ప్రయాణికునికి రిజర్వేషన్ పనిని కలిగించ లేకున్న యెడల, ఆ ప్రయాణికుడు పంపిన సొమ్మును వేరులో వాపసు చేయబడును లేదా మనియార్డరు కమిషన్ పోను నిల్వ మొత్తం ఏం ఓ జ్యూరా పంపబడును. ఈ అవకాశమును ఉపయోగించుకొనగోరు ప్రయాణికులు, ప్రయాణ ఛార్జీయు, రిజర్వేషన్ రుసుమును ఎం ఓ ద్వారా పంపవలెను. తదంతట టిక్కెట్టుకొని వుంచుటకు వీలుగాగలదు.

నివరణలకు 1958 అక్టోబరులోనిచ్చు పలకు నెం. 15 టైమ్ టేబిల్సులో చూడవచ్చును

చీఫ్ కమర్షియల్ సూపరింటెండెంటు.

తల్లి కొడుకులకు కఠినశిక్షలు

కాకినాడ, సెప్టెంబరు 24 : పి. గణపతిరావు, అతనితల్లి సుభద్రాదేవి, ఇద్దరుకలిసి నిజాంపట్నంలో "ఆంధ్ర జాతీయ గృహపరిశ్రమలు" అన్న పేరుతో ఒకదగాసంస్థ నెలకొల్పి వారికి వారే అధ్యక్షు, కార్యదర్శులుగా వ్యవహరిస్తూ ఉభయ గోదావరిజిల్లాలలో కొన్ని వందల కార్మికుల వద్దనుండి ఖద్దరు పరిధా చేసామంటూ ఆ డబ్బు సంపాదించి మోసపుచ్చి తిరువాతి సంవత్సరం మూసివేసిన నేరానికి వారిద్దరికి పెరి కెంకేండ కఠినశిక్షను విధిమూ అదనపుల్ డిస్ట్రిక్ట్ మునసబు మేజస్ట్రేటు శ్రీ టి. వి. వరదాచారి తీర్పునిచ్చారు.

వీరిద్దరినీ ముద్దాయిలుగా అరెస్టుచేసి అపరాధ పరిశోధన ఖర్చులు ఆ భి యోగం వారాలను చేసినమీదట విచారణ జరిగింది ఇన్స్పెక్టరు శ్రీ యం. సుబ్రహ్మణ్యం దర్యాప్తు చేశారు. (స్వ. వి)

నూలుపై అమ్మకంపన్ను: కోటయ్య విచారం

భీమవరం, సెప్టెంబరు 23 : చేనేత పరిశ్రమకు కొలనున నూలుపై అమ్మకం పన్ను విధించినందుకు శాసనసభ్యుడు శ్రీ ప్రకడ కోటయ్య ఇటీవల ఇక్కడ ఏర్పాటయిన జిల్లా చేనేత పారిశ్రామిక సహకార సంఘాల ప్రతినిధుల సమావేశంలో ప్రసంగిస్తూ విచారం ప్రకటించారు.

సమావేశానికి చేనేత సహకార సంఘాల డిప్యూటీ రిజిస్ట్రార్ శ్రీ కె. వెంకట్రామయ్య అధ్యక్షత వహించారు. ఎసిసభ్యుడు శ్రీ డి. రమణశాస్త్రి, చేనేత పారిశ్రామికులు సహకార సంఘాలకు ఏర్పడవలసిన అవసరాన్ని తెల్పారు. శ్రీ ప్రకడ కోటయ్య తమ ఉపన్యాసంలో, ప్రభుత్వం చేనేత పరిశ్రమాభివృద్ధికి మంజూరు చేసిన మొదటగా, పారిశ్రామికులు పద్దెనిమిదేండ్లు చేసుకోవాలని సలహా ఇచ్చారు. చేనేత కర్మాగారాలలో కొలవలసిన రంగులు, రసాయనాల ధరలను తగ్గించేందుకు ప్రభుత్వం దర్యాప్తు తీసుకోవాలనీ, చీరలు, ధోతరుల ఉత్పత్తిని ఈ పరిశ్రమకే ప్రత్యేకించాలనీ ఆయన కేంద్ర, రాష్ట్రప్రభుత్వాలకు విజ్ఞప్తి చేశారు.

శ్రీయుతులు కమ్ కాంతారావు, ప్రకడ కోటయ్య, ఎస్. కాజారెడ్డయ్య, ఎస్. రామారావు ఇటీవల ఈ జిల్లాలోని అనేక గ్రామాలను సందర్శించారు. (స్వ. వి.)

భీమవరం ప్రాంత ఉపాధ్యాయుల సమావేశం

భీమవరం, సెప్టెంబరు 22 : తూర్పు ప్రాంతంలోని పోర్టు, ఎయిడెడ్ ప్రాథమికోన్నత పాఠశాలల ఉపాధ్యాయుల సమావేశం ఇటీవల ఈ పట్టణంలో డబ్ల్యు. జి. వి. కళాశాల ప్రధానాధ్యాపకుడు శ్రీ ఇ. లక్ష్మీనాథరావు అధ్యక్షతన జరిగింది.

సమావేశానికి సుమారు 800 మంది ఉపాధ్యాయులు హాజరయ్యారు. పాఠశాలల సీనియర్ డిప్యూటీ ఇన్స్పెక్టర్లు శ్రీయుతులు ఆర్. పట్టాభిరామయ్య, ఎస్. సీతారామప్పా, అదనపు డిప్యూటీ ఇన్స్పెక్టరు శ్రీ కె. సూర్యనారాయణ పెండ్లైనవారుకూడా కావచ్చి, ఉపాధ్యాయుల న్యాయమైన కోరికలను బలపరచగలమని వాగ్దానంచేశారు. ఉపాధ్యాయులు, విద్యాశాఖ డిప్యూటీ డైరెక్టరుకు, శ్రీ ఎస్. సుబ్రహ్మణ్యానికి స్వాగతపత్రాలు సమర్పించారు. శ్రీ పి. రాధాకృష్ణశాస్త్రి తాను వ్రాసిన "పవరత్నాలు" చదివారు. శ్రీ ఎ. రామమూర్తి నివేదికపత్రం చదివారు. తదుపరి కార్యవర్గసభ్యులు శ్రీ జి. జగన్నాథరాజు సమావేశాన్ని ప్రారంభించారు శ్రీయుతులు పి. జోగయ్య, నీలయ్య, ఎస్. వెంకటరత్నం, కుమారి జోషి కృపాబాయి ఉపాధ్యాయుల బాధ్యతలను వివరించి, చాలీచాలని జీతాలతో వారు పడుతున్న ఇబ్బందులను తెల్పారు పిల్లలభారి తగ్గితేనే జీతాలను తీర్చివేయటంలో ఉపాధ్యాయుల బాధ్యతను శ్రీ సుబ్రహ్మణ్యం వివరించారు.

ప్రాథమిక పాఠశాలల పిల్లలు ధరిత పాట్యం ప్రదర్శించారు. పురపాలక సంఘసభ్యుడు ఇచ్చిన బహుమతులను విద్యాశాఖ డిప్యూటీ డైరెక్టరు పిల్లలకు పంచిపెట్టారు. శ్రీ పి. రాధాకృష్ణశాస్త్రి భారతంలోంచి కొన్ని పద్యాలను చదివారు. శ్రీ గౌరీపతిరావు వందన సమర్పణం చేశారు. (స్వ. వి)

టైఫాయిడ్లులేని ప్రయాణికులు

భీమవరం, సెప్టెంబరు 25 : దక్షిణ రైల్వే డివిజనల్ కమ్యూనియల్ సూపరింటెండెంటు శ్రీ కె. వి. మోహన్ విజయవాడ - గన్నవరం; విజయవాడ - విజయవాడ, పేమ్లనమ్యా రైళ్ళలో టిక్కెట్లు లేని ప్రయాణికులకు పట్టుకుని రు 1000 అదనపుఛార్జీలుగా వసూలు చేశారు. (స్వ. వి)

భీమవరంలో వ్యాపారం బంద్

భీమవరం, సెప్టెంబరు 25 : నిల్వలో పడ్డ ఉన్న బియ్యం, ధాన్యం, తూర్పుగా స్వాధీనపర్చుకోవడం తో బియ్యం చిల్లరధరల బస్తాకు రూపాయి పెరిగింది ఇంకా పెరిగే సూచనలున్నాయి. పత్రికలపద్ద వున్న చదువుకూడా వ్యాధీనం చేసుకుంటున్నారు. పత్రికలు ఆజ్ఞ మేరకు వ్యాపారం మూసి వేశారు క్రొత్తగా పనుకోవడం లేదు

చేనేత వస్త్రాలకు ముద్ర పద్ధతి

రద్దు చేయాలని మాస్టరు వీరర్ల విజ్ఞప్తి

చీరాల, సెప్టెంబరు 28 : సహకార సంఘాల ద్వారా ఆమ్మే చేనేత వస్త్రాలకు ధరి తగ్గింపు పద్ధతి అమలు చేయుచుండటవల్ల సంఘాలకు వెలుపలగల అసంఖ్యాకమయిన చేనేత కార్మికులు చాలా నష్టం కలుగుతోందని, మొత్తం చేనేతవారిలో సుమారుగా 25 మందికి ఇంకా తిక్కుబడగానే ఈ సంఘాలలో ఉన్న సంగతి గుర్తించి "ముద్రా" పద్ధతి రద్దు చేయాలనీ, కోరుతూ వాణిజ్య పరిశ్రమల మంత్రి శ్రీ లాల్ బహదూర్ శాస్త్రికి చీరాల మూసివేసిన సంఘం విజ్ఞప్తులు చేసింది.

చీరాలకు జీవితబీమాసంస్థ అధికారి రాక

చీరాల, సెప్టెంబరు 24 జీవిత బీమా సంస్థ డివిజనల్ మేనేజరు శ్రీ కె. ముదన్ 22 వ తేదీన ఈ పట్టణానికి వచ్చారు

ఐ. ఎల్. టి. డి. కంపెనీ ఉద్యోగుల సంఘం ఆయన గౌరవార్థం ఆల్పాహారవిందు, సభ ఏర్పాటుచేసింది పలువురు బీమాసంస్థ ఏజంట్లు, ప్రముఖులు హాజరయ్యారు సంఘ కార్యదర్శి శ్రీ పి. తిరుమలరావు సభికులకు, అతిథులకు స్వాగతం చెప్పి, వ్యాపారాన్ని నిర్వహించటంలో బీమాసంస్థ ఏజంట్లు ఎదుర్కొంటున్న చిక్కులను, బీమా చేసేవారి దృక్పథాన్ని వివరించారు బీమాచేసిన సొమ్ము వారసులలో లభించక పోవటంతో ప్రజలకు అసంతృప్తి కలుగుతోందనీ, ఏజంట్లకు పోనస్ ప్రకటించటంలో చాలా ఆలస్యం జరుగుతోందనీ తెల్పారు.

శ్రీ ముదన్ పై విషయాలను శ్రద్ధగా పరిశీలించి తగుదర్యలు తీసుకోగలమని వాగ్దానంచేశారు. అసిస్టెంట్ బ్రాంచి మేనేజరు శ్రీ కె. సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ, ఏజంట్లు కష్టపడి పనిచేసి, కనీసం గతసంవత్సరం చేసినంత వ్యాపారాన్ని అయినా ఈ ఏడు చెయ్యాలని విజ్ఞప్తిచేశారు.

జాండ్రపేటను చీరాలకు కలుపరాదని సూచన

చీరాల, సెప్టెంబరు 25 : జాండ్రపేటను, చీరాల పురపాలక సంఘంలో కలుపరాదని, పంచాయతీలోనే తీర్మానించినవిధంగా, ప్రభుత్వం తగినదర్యాప్తు తీసుకొనేటట్లు చేయవలసిందిగా పంచాయతీలోని అధ్యక్షులు శ్రీ గొల్లపూడి కాశీ విశ్వనాథం, మరికొందరు పంచాయతీలోని సభ్యులు, పురప్రముఖులు, నిన్న కొందరు సభ్యులు శ్రీ ప్రకడ కోటయ్యను కలసి వివరించారు. త్వరలో ప్రభుత్వంవారు ఈ సంవత్సరంలో రాయబారం పెట్టేందుకు హైదరాబాదు రావలసిందనికూడా శ్రీ కోటయ్య సూచించారు.

కృష్ణాష్టమి ఉత్సవం

చిత్తూరు, సెప్టెంబరు 22 : వి యస్ కరణ్ ఉన్నతపాఠశాలలో కరణ్ జయంత్యుత్సవం మునింపుపథ 15 తేదీన జరిగింది. శ్రీ వి. రామలింగారెడ్డి అధ్యక్షత వహించారు.

శ్రీ కె. రాధాకృష్ణయ్యశెట్టి భాగవతమిస్తూ పాఠశాల చరిత్ర వివరించారు. "బాలాజీ" కు విరాళాలిచ్చిన వెంకటస్వామినాయుడు, ఉపనుల అమ్మాళి, కృష్ణమిశ్రి, రామస్వామి మొదలియార్, గారలను అభినందించారు. పేరెంట్స్ కమిటీ సభ్యులు విశాలమిచ్చిన కలపకు రక్షకులు శ్రీ గోవిందరాజ మొదలియార్ కు కృతజ్ఞత తెలిపారు

శ్రీ రామలింగారెడ్డి ప్రసంగిస్తూ విద్యార్థులు ఉత్తమపౌరులుగా రూపొందాలని కోరారు. శ్రీ రామానుజరావు నాయుడు ఉపన్యసిస్తూ విద్యార్థుల సచ్ఛీలం, క్రమశిక్షణ, అలవర్చుకుని పాఠశాలకు పేరు తేవాలని విజ్ఞప్తి చేశారు జిల్లా కేంద్రమైన చిత్తూరులో కళాశాల లేనందుకు విచారం వెల్లడించారు.

శ్రీమతి రామలింగారెడ్డి బహుమతులు పంచారు

హత్యానేరం ఋజువుకానందున ముద్దాయి విడుదల

చిత్తూరు, సెప్టెంబరు 26 : నందనూరు గ్రామంలో జనవరి 30 వ ఒక రామిడితో పులో కలిసి రామచంద్రారెడ్డి అనుచరుని కేసం క్రుద్ధిన స్థితిలో కన్పించిన సందర్భంలో పోలీసులు పాత్రధారి వరదరాజులరెడ్డిపై అభియోగం దాఖలు చేయగా పెద్దమనిషి శ్రీ వి. రామలింగారెడ్డి విచారించి హత్యచేసినట్లు ఆధారం లేదంటూ నిందితుని విడుదలకు ఉత్తర్వు చేశారు.

కడప జిల్లా సంక్షేమశాఖ డైరెక్టరు పర్యటన

కడప, సెప్టెంబరు 20 : పాంఫిక సంక్షేమశాఖ డైరెక్టరు ఆధ్యక్షతన ఇటీవల అనంతపురం, కడప, కర్నూలు, చిత్తూరు, నెల్లూరుజిల్లాల సంక్షేమ శాఖాధికారుల సమావేశం జరిగింది.

పాంఫికంగా, ఆర్థికంగా వెనుకబడిన హరిజన, గిరిజన, తదితరజాతులవారి శ్రేయస్సును దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం కేటాయించిన డబ్బును సద్వినియోగం చెయ్యాలని జిల్లాఅధికారులకు డైరెక్టరు హితవుచెప్పారు తదుపరి ఉక్కాయపల్లె ఆదర్శగృహనిర్మాణప్రాంతాన్ని దర్శించి, కడప పాఠశాలను ఆలకించారు.

ఈ పట్టణంలోని ఖాన్ బహాదర్ హబీబుల్లాబాషాబాద్ విధిలోని ధనవంతుల అభాగ్యులకు, విముక్త జాతులవారి పిల్లలకు నివాసయోగ్యంగా ఉన్నదని డైరెక్టరు నిర్ణయించారు మూడవరం, మజరా, బోయినపల్లె గ్రామములలో నిర్మిస్తున్న ఆదర్శగృహాలను కూడా ఆయన పరిశీలించారు ఒంటిమిట్టలోని విద్యార్థులకు పరీక్షలు నిర్వహించి విద్యార్థులకు తగు సలహా లిచ్చారు.

అల్లగడ్డ మహిళా మండలి వార్షికోత్సవం

అల్లగడ్డ, సెప్టెంబరు 28 : స్త్రీజనాభ్యుదయానికి పండుగర్షి ప్రణాళికలలో కొన్ని కోట్ల యాభయాలు ప్రత్యేకించి, ప్రభుత్వం మహిళా సంక్షేమశాఖల ద్వారా అనేక పథకాలను కల్పిస్తోందనీ, ఈ పథకాలను మహిళలు సద్వినియోగం చేసుకోవాలనీ రాష్ట్ర మహిళా సంక్షేమ శాఖాధికారిణి కుమారి జమునాబాయి నిన్న ఇక్కడ మహిళామండలి ప్రథమ వార్షికోత్సవాన్ని ప్రారంభిస్తూ హితవుచెప్పారు పభకు మాజీ శాసనసభ్యుడు డా॥ ఎం. శామ్యూల్ అధ్యక్షత వహించారు

కుమారి జమునాబాయ్ వంట జిల్లా మహిళా సంక్షేమ శాఖాధికారిణి శ్రీమతి లేమ శ్రీరంగమ్మ వచ్చారు

రహదారి బంగళాలోపల్ల వారికి మహిళా మండలి సభ్యులు, తదితరులు స్వాగతం చెప్పారు.

కుమారి జమునాబాయ్ బాలికల మందిరం స్వీకరించి జాతీయ జండాను ఎగురవేశారు. తన్మ్రత ప్రదర్శనలకు ప్రారంభోత్సవం జరిపారు. మండలి అధ్యక్షురాలు శ్రీమతి యం. సుశీలమ్మ స్వాగతం చెప్పారు.

పాయింత్రం పంచాయతీ కార్యాలయ ఆవరణలో శ్రీమతి ఆర్. వి. ఆనంతలక్ష్మి అధ్యక్షతన బహిరంగసభ జరిగింది.

సభాధ్యక్షురాలు తమ ప్రసంగంలో స్త్రీలు కుటీర పరిశ్రమలలో శిక్షణ పొంది, కుటుంబపోషణలో పురుషులకు తోడ్పడాలనీ, సిలలు పెంపకం విషయంలో శ్రద్ధ చూపాలనీ, సలహా చెప్పారు. కుమారి జమునాబాయ్ ప్రసంగిస్తూ, స్వాతంత్ర్యం సిద్ధించిన తరువాతి, అనాధరక్షణాలయాల ద్వారాను, రక్షిత వసతులను కల్పించటం ద్వారాను మహిళల ఉద్ధరణకు ప్రభుత్వం చేస్తున్న సహాయాన్ని వివరించారు. స్త్రీలు చెలిపర్తులకు పేర్పు పని చేత పొగ్గాయనికి తోడ్పడాలని సలహా చెప్పారు.

శ్రీయుతులు యం. కె. శ్యామల్, సి. పి. తిమ్మారెడ్డి తదితరులు ఉపన్యసించారు.

ఆనంతరం బాలికలు "నిరుద్యోగం" అనే నాటిక ప్రదర్శించారు. కుమారి రీటా నృత్యం ప్రదర్శించింది. ఆటలపోటీలలో గెలుపొందినవారికి బహుమతులు లభించాయి.

ఆళ్లగడ్డ తాలూకా పంచాయతీ అధ్యక్షుల మహాసభ

ఆళ్లగడ్డ, సెప్టెంబరు 28 ఆళ్లగడ్డ తాలూకా పంచాయతీ అధ్యక్షుల సంఘం శ్రీ యం. భాగిరెడ్డి అధ్యక్షతన సమావేశమై ఆళ్లబరులో తాలూకా పంచాయతీ అధ్యక్షుల మహాసభ జరిపేందుకు ఏకగ్రీవంగా తీర్మానించారు కార్యదర్శి శ్రీ కె. పోలిరెడ్డి అధికారమిస్తూ తీర్మానించారు.

ఆళ్లగడ్డలో తాలూకా కాంగ్రెసుసంఘం శ్రీ పి. పుల్లారెడ్డి అధ్యక్షతన శ్రీ రంగరాజాచారి ఆధ్వర్యంలో సమావేశమై తాలూకాలోని ముఖ్యఫిర్కా కేంద్రాలలో ప్రయాణపుశాఖల సేవలందుకల్లగ ఆళ్లగడ్డనుండి పంచాయతీలకు బస్సులు నైనా తిరుపజ్లి గ్రామంమీదుగా బస్సులు నడుపుటకు జిల్లాకలెక్టరు ఉత్తర్వు చేయాలని, కాపాడవలసిన సభ్యులు శ్రీ పి. పి. తిమ్మారెడ్డి ఇందుకు కృషి చేయాలని కోరుతూ తీర్మానించారు.

పిల్లల పెంపకం స్త్రీల బాధ్యతల వివరణ

ఆళ్లగడ్డ, సెప్టెంబరు 28 : "భావి భారత పరిపాలకులుగానూ, జాతీయకులుగానూ పిల్లలను పెంచాలంటే తల్లి ఇచ్చగల శిక్షణ చాలా ముఖ్యం. కాబట్టి స్త్రీలు తమ కుటుంబ విషయంలో అతి జాగ్రత్తగా మెలగాలి" అని నిన్న చాగలమర్రి మహిళా మండలి ఏర్పాటు చేసిన ప్రత్యేక సమావేశంలో కుమారి జమునాబాయి చూట్లాడారు.

ఆమె చాగాలే మహిళలు, హైస్కూలు పాలకవర్గ సభ్యులు శ్రీ వి. జాగిరెడ్డి, తొమ్మండ్రు సుబ్బారెడ్డి, సి. భాదర్ బాషా, జి. కోటిరెడ్డి, వి. సి. సుబ్బారెడ్డి, ఆర్. వి. శేషాద్రి, ఆర్. హనుమంతరావుగారు యింకా తదితరులు ఘనమైన స్వాగతమిచ్చారు

ఆమె మాట్లాడుతూ బాలుర పరిస్థితి, హైస్కూలు పెంచడం గురించి ఆర్. వి ఆనంతలక్ష్మి అధ్యక్షతన జరిపారు. శ్రీమతి లేమ శ్రీ రంగమ్మ తమ విదేశ పర్యటన గురించి చూట్లాడుతూ అక్కడి స్త్రీలు పిల్లలను ఎలా పెంచేది, కుటుంబ విషయాలను వివరించారు ప్రతివారికి ఉచిత విద్యా, వైద్య రక్షణా భాగ్యాలు ప్రభుత్వం కలుగజేస్తున్నదన్నారు ప్రతి దుకాణంలో స్త్రీలే పనులు నిర్వహిస్తూ వుంటారని చెప్పారు. 18 సంవత్సరాల వయస్సు వచ్చిందంటే వారే స్వయంగా జీవించగలరని వివరించారు.

ప్రపంచ బ్యాంకు సాధన సంపద

వృద్ధి చేయాలని శ్రీ యూజీన్ బ్లాక్ భావం

బొంబాయి, సెప్టెంబరు 26 : అంతర్జాతీయ పునర్నిర్మాణ, అభివృద్ధి బ్యాంకు సభ్యత్వం 44 నుంచి 68 కి హెచ్చిందనీ, ఈ సభ్యత్వదేశాల అభివృద్ధి కార్యక్రమాలకు తోడ్పడాలంటే బ్యాంకు బాధ్యతసంపద వృద్ధిచేయటం అవసరమనీ బ్యాంకు అధ్యక్షుడు శ్రీ యూజీనిబ్లాక్ అన్నారు.

బ్యాంకు, అంతర్జాతీయ ద్రవ్యనిధి వార్షిక మహాసభలు అక్టోబరు 6 నుంచి ఢిల్లీలో జరుగనున్నాయి మహాసభలలో పాల్గొనటానికి శ్రీ బ్లాక్ మరి 14 నుంచి ప్రతినిధులూ ఇక్కడికి ఈ పూరిమీదుగా ఢిల్లీ వెళ్ళారు ఇక్కడ విలేకరులతో మాట్లాడుతూ శ్రీ బ్లాక్ పత్రికల ప్రతినిధులతో ప్రసంగించారు. బ్యాంకు సాధనసంపదను వృద్ధి చేసేవిషయం ఢిల్లీ మహాసభలో చర్చించబడుతుంది. భారతదేశానికి తోడ్పడాలనే ప్రపంచ బ్యాంకు ఉద్దేశం ఎదురుచూస్తున్నది అయితే మనుగుగా ఏమీ చెప్పటానికి వీలులేదు. బ్యాంకు నుంచి భారతదేశం 5070 లక్షల డాలర్లు ఋణం తీసుకొన్నది ఇంత మొత్తం మరే దేశమూ తీసుకోలేదు. ఈ విషయం పక్షపాతంగా వినియోగమవుతున్నదని తమకు సమ్మతం కలిగింది. భారతదేశానికి రెండవ ప్రణాళిక అత్యావశ్యకతకు గాను వస్తు పరిధిలో కాగాని, అవసరాల దృష్ట్యా కాదు అని శ్రీ బ్లాక్ అన్నారు

ఢిల్లీలో "పణివిపణి" కావ్యగానం

న్యూఢిల్లీ, సెప్టెంబరు 25: కాకినాడ వాస్తవ్యుడు శ్రీ పణిపర్తి కామేశ్వరరావు రచించిన "పణివిపణి" అనే కావ్యాన్ని ఇటీవల ఇక్కడ గానంచేశారు. ఈ సందర్భంలో జరిగిన సభకు శంకరీ పట్టం అనులబాళ సలహాసంఘం అధ్యక్షుడు శ్రీ కె. వి. విశ్వనాథం అధ్యక్షత వహించారు

కేంద్ర కార్యదర్శి శ్రీ కె. బాలకృష్ణ గోపాలరెడ్డి, ద్వితీయ కేంద్ర నిర్ణయ సంఘం అధ్యక్షుడు శ్రీ బత్తు జగన్నాథదాసు, కాపిరైట్ మండలి అధ్యక్షుడు శ్రీ పత్తిపాటి సత్యనారాయణరావు, కార్మికశాఖ సంయుక్త కార్యదర్శి శ్రీ అబ్దుల్ ఖాదర్, ప్రఖ్యాత రంగస్థలనటులు శ్రీ డి. వి. సుబ్బారావు, శ్రీయుతులు వి. ఎస్. మూర్తి, పెట్టి ఈశ్వరరావు, బాణేపు వరలక్ష్మి, మాచిరాజు నీలాపతిరావు, కె. వి. కృష్ణమూర్తి కోట సుందరరామకర్మ మొదలైన వారు పథకం పాల్గొన్నారు.

శ్రీ గోపాలరెడ్డి ప్రసంగిస్తూ జీవిత పరమావధిని సాధించుటకు వేందుకు మూడవదిగా ఎన్నో అవాంతరాలు వస్తాయనీ, కాని ఈ పరమపదార్థాలను అవగాహన చేసుకోలేక పాశ్చాత్య విద్యావాసులతో విధేయిలకాకుండ కాపాడగలిగే పనిచేయటం తీసుకోలేదు. ఈ విషయం పక్షపాతంగా వినియోగమవుతున్నదని తమకు సమ్మతం కలిగింది. భారతదేశ రెండవ ప్రణాళిక అత్యావశ్యకతకు గాను వస్తు పరిధిలో కాగాని, అవసరాల దృష్ట్యా కాదు అని శ్రీ బ్లాక్ అన్నారు

శ్రీ పణిపర్తి తమ కావ్యంలోని ఆటవెట్టు, తరువులసంధ్యలు, తేటగీతులు, యాచకుడు, అరుంధతి, వైతాళికుడు మొదలయిన అధ్యాయాలు శ్రావ్యంగా గానంచేశారు. సభాపతి కోర్కెపై ప్రత్యేకకథాకథనం తిరిగి పఠించారు.

శ్రీ విశ్వనాథం మాట్లాడుతూ, శ్రీ పణిపర్తి వారి రిత్యా వ్యాపారంలో ఉంటూకూడా పక్కని కావ్యం వ్రాశారని, ఇందుకు వారు అభినందనీయులనీ చెప్పారు. జీవితవ్యాప్తులను రసభావకంగా అభివర్ణించే ఈలాటి కావ్యాలను విరివి అనేకం వ్రాయాలని కోరుకున్నారు.

శ్రీ పణిపర్తి కృతజ్ఞత తెల్పిస్తూ మనవ జాతికి తాదాత్మ్యత ఒకగానగా ప్రస్తుతం తాను వ్రాస్తున్నానని; అది పూర్తి కావడానికి రెండేళ్ళు పట్టవచ్చునని తెల్పారు

కలకత్తా ఆంధ్ర సంఘం కార్యవర్గం

కలకత్తా, సెప్టెంబరు 22: ఆంధ్ర సంఘం సర్వ సభ్యసమావేశం ఇటీవల జరిగింది నూతన కార్యవర్గం ఎన్నుకున్నారు.

అధ్యక్షులు: శ్రీ డి. జి. శర్మ ఉపాధ్యక్షులు శ్రీ సి. హెచ్. యస్ కళాశాలరావు, కార్యదర్శి శ్రీ వి. వి. కృష్ణమూర్తి కోశాధికారి శ్రీ వి. భాస్కరరావు వార్షిక పంచిక నిర్వాహకులు శ్రీ యస్. యస్. జయంతి, వినోదశాఖ శ్రీ పి. సుబ్బారావు, సాంస్కృతిక శాఖ శ్రీ వి. యస్. ప్రసాదరావు సభ్యత్వం: శ్రీ జి. వి. రామశాస్త్రి, గ్రంథాలయం శ్రీ ఆర్. ఆర్. శర్మ, క్రీడావిభాగం శ్రీ యం. సుబ్బారావు మహిళాశాఖ శ్రీయుతులు మీనాక్షీసుందరం వి. రంగనాయకి, కె. పద్మశ్రీదేవి ఎక్స్ అఫీషియో వి. యస్. రావు పి. కామేశ్వరరావు గారలు

ద్రాక్షారామ పురపాలక అధ్యక్షుని ఎన్నిక

ద్రాక్షారామ, సెప్టెంబర్ 25 పురపాలక సంఘ అధ్యక్షుని ఎన్నిక అక్టోబర్ 7 తేదీ మధ్యాహ్నం పురపాలక సంఘ కార్యాలయంలో శ్రీ పి. వి. సుబ్బయ్య (ప్రత్యేకోద్యోగి) అధ్యక్షత జరుగుతుందని ప్రకటించారు.

ఐక్య ప్రధాన సహాయోద్యోగి

జనరల్ పర్సన్స్ నియామకం

వాషింగ్టన్, సెప్టెంబర్ 27: అమెరికా అధ్యక్షుడు శ్రీ ఐసెన్ హోవర్ తన కొత్త జనరల్ పర్సన్స్ స్థానంలో మేజర్ జనరల్ విల్టన్ పర్సన్స్‌ను తన ప్రధాన సహాయోద్యోగిగా నియమించారు. శ్రీ పర్సన్స్ అడమ్స్ క్రింద పనిచేస్తారు తన పదవికి కేబినెట్ హోదా కల్పించారు.

జనరల్ పర్సన్స్ శ్రీ ఐసెన్‌హోవర్ మిత్రుడు గత 5 సంవత్సరాలుగా వైట్ హౌస్‌లో శ్రీ అడమ్స్ సహాయోద్యోగిగా పనిచేస్తున్నారు

స్రవంతి సాహిత్యసభ

హైదరాబాదు, సెప్టెంబరు 24 పత్రికారంగాలలో హిందీ ప్రచారసభ-ఆంధ్ర కార్యాలయ భవనంలో 'స్రవంతి' తెలుగు సాహిత్య మాసపత్రిక తిరుపతి సాహిత్యాభిమానులకు అల్పాహారవిందు చేశారు. శ్రీ దాశరథి అధ్యక్షతన స్రవంతి పత్రికలో ఒక సమావేశం జరిగింది.

స్రవంతి సంపాదకులు శ్రీ కేమూరి అంజనేయశర్మ స్రవంతి కార్యకలాపాలను భావసారాన్ని ఉద్దేశ్యములను వివరించి, ఇంకనూ

దక్షిణ రైల్వే

1958 అక్టోబరు 1 వ తేదీ నుండి రైళ్ళ రాకపోకలలో మార్పులు.

రైళ్ళ రాకపోకలలో మార్పులు క్రొత్త రైళ్ళు ప్రవేశపెట్టుట, రైళ్ళ ప్రయాణ దూరములు పొడిగించుట, మార్పు చేయుట, వేళలు యిత్తిమేయుట శేష ప్రవేశపెట్టుట, వీనిలో ముఖ్యమైనవి క్రింది వివరింపబడినది.

I క్రొత్తగా ప్రవేశపెట్టబడిన రైళ్ళు:

బ్రాడ్ గేజ్

రైలు నెం. వివరము	స్టేషన్	వేళ HOURS	స్టేషన్	వేళ HOURS
RC 11 నిడదవోలు-కాకినాడ పాసింజరు	నిడదవోలు జంక్షన్	5.00	కాకినాడ పోర్టు	9.45
RC 17 కాకినాడ-నిడదవోలు పాసింజరు	కాకినాడ పోర్టు	20.45	నిడదవోలు జంక్షన్	1.00
RC 18 నిడదవోలు-తుని పాసింజరు	నిడదవోలు జంక్షన్	22 00	తుని	2.80

II రైళ్ళు ప్రయాణం పొడిగింపబడినవి:

1045	మచిలీపట్నం-విజయవాడ పాసింజరు	మచిలీ పట్నం	17.15	నర్సాపూరు పేట	00 45

III రద్దుకాబడిన రైళ్లు:

బ్రాడ్ గేజ్

468	రాజమండ్రి-నర్సాపూరు పాసింజరు	రాజమండ్రి	19 10	నిడదవోలు జంక్షన్	20.15
467	నర్సాపూరు-కాకినాడ పాసింజరు	నిడదవోలు జంక్షన్	17.82	రాజమండ్రి	18.40
461	నర్సాపూరు-కాకినాడ పాసింజరు	నిడదవోలు జంక్షన్	5 40	కాకినాడ పోర్టు	10.22
LS 29	రాజమండ్రి-కాకినాడ పాసింజరు	రాజమండ్రి	19.30	కాకినాడ పోర్టు	23 45
LS 89	కాకినాడ-తుని పాసింజరు	కాకినాడ పోర్టు	22.05	తుని	1.20

మీటరు గేజ్

1049	విజయవాడ-నర్సాపూరు పేట పాసింజరు	విజయవాడ జంక్షన్	22 00	నర్సాపూరు పేట	1.00

IV క్రొత్త హాల్టులు:

బ్రాడ్ గేజ్

రైలు నెం. వివరములు	స్టేషను
18, 14 బొంబాయి-మద్రాసు మైలు జనతా ఎక్స్ప్రెసులు	కాటపాడి
TM 20 తిరుపతి-మద్రాసు లోకల్ పాసింజరు	పెరంబూరు లోకోషెడ్, పెరంబూరు కోచింగ్ డిపో

V తీసివేసిన హాల్టులు:

బ్రాడ్ గేజ్

7 మద్రాసు-చెంగల్పట్టు మైలు	మాంబాలం పైట్ ఫీల్డు
18&14 బొంబాయి-మద్రాసు మైలు జనతా ఎక్స్ప్రెసులు	కాజులూరు
99 మద్రాసు-చెంగల్పట్టు పాసింజరు	పెరంబూరు కోచింగ్ డిపో, పెరంబూరు లోకోషెడ్, పెరంబూరు పట్టాభిరాం, పెద్దాపేట రోడ్, పట్టాభిరాం, కొరట్టూరు
100 చెంగల్పట్టు-మద్రాసు పాసింజరు	పెరంబూరు, తిరువాలంగాడు, కుమారు, కడంబత్తూరు, పెద్దాపేట రోడ్, పట్టాభిరాం, కొరట్టూరు
TM22 తిరుపతి-మద్రాసు లోకల్ పాసింజరు	పెరంబూరు లోకోషెడ్, పెరంబూరు కోచింగ్ డిపో

మీటరు గేజ్

1045 మచిలీపట్నం-విజయవాడ పాసింజరు	చిలకలపూడి పెద్దన కొత్తరంగోట్టు, కొత్తరం, గుడివాడ, మోటేళ్ళ దోసపాడు, ఇందుపల్లి తరిగొప్పుల ఉప్పులూరు
1046 నర్సాపూరుపేట-మచిలీ పట్నం పాసింజరు	ఉప్పులూరు తరిగొప్పుల ఇందుపల్లి, మోటేళ్ళగుడ్లవల్లేరు, కొత్తరం, పెద్దన, చిలకలపూడి

VI వేళలో మార్పులు:

మెయిలు, ఎక్స్ప్రెస్, పాసింజరు రైళ్ళ రాకపోకలలో ముఖ్యమైన మార్పులు యీ క్రింద తెలుపబడినవి

1	మద్రాసు-మంగళూరు మెయిలు	మద్రాసు	19-15	మంగళూరు	18-15
2	మంగళూరు-మద్రాసు మెయిలు	మంగళూరు	8-20	మద్రాసు సెంట్రల్	8.00
8	హుబ్లీ-మద్రాసు మెయిలు	హుబ్లీ	18-55	మద్రాసు	8 25
5	మద్రాసు-పెట్టుపాళియం నీలగిరి ఎక్స్ప్రెస్	మద్రాసు	20-00	పెట్టుపాళియం	9-55
9	బొంబాయి-మద్రాసు మెయిల్	బొంబాయి	22-10	మద్రాసు	6-35
10	మద్రాసు-బొంబాయి మెయిల్	మద్రాసు	20.45	బొంబాయి	5.50
11	బొంబాయి-మద్రాసు ఎక్స్ప్రెస్	బొంబాయి	14-25	మద్రాసు	19 45
12	మద్రాసు-బొంబాయి ఎక్స్ప్రెస్	మద్రాసు	7-15	బొంబాయి	18 05
14	మద్రాసు-బొంబాయి సైదాపేట్ జనతా ఎక్స్ప్రెస్	మద్రాసు	12 35	బొంబాయి	20-00
15	మద్రాసు-న్యూఢిల్లీ గ్రాండ్ ట్రంక్ ఎక్స్ప్రెస్	మద్రాసు	10-00	న్యూఢిల్లీ	9-55
18	ఢిల్లీ-మద్రాసు జనతా ఎక్స్ప్రెస్	ఢిల్లీ	10 15	మద్రాసు	15.00
21	మద్రాసు-న్యూఢిల్లీ సైదాపేట్-ఏర్ కండిషన్డ్ ఎక్స్ప్రెస్	మద్రాసు	16-45	న్యూఢిల్లీ	10 50
45	హుబ్లీ విజయవాడ-హైదరాబాద్ జనతా ఎక్స్ప్రెస్	హుబ్లీ	15.30	హైదరాబాద్	11 15
46	హైదరాబాద్ విజయవాడ-హుబ్లీ జనతా ఎక్స్ప్రెస్	హైదరాబాద్	16.00	హుబ్లీ	11.00
47	హైదరాబాద్-పూరీ పాసింజరు	హైదరాబాద్	19 05	పూరీ	12-05
51	జోలార్పేట-కాలికట్ పాసింజరు	జోలార్పేట	4.10	కాలికట్	20 50
78	వాల్టేరు-మద్రాసు పార్శిల్ పాసింజరు	వాల్టేరు	19-25	మద్రాసు	5-35

మీటరు గేజ్

201	చెంగల్పట్టు-పూనా మెయిల్	చెంగల్పట్టు సిటీ	22-25	పూనా	6-30
206	పూనా-బెల్గాం ఎక్స్ప్రెస్	పూనా	20-50	బెల్గాం	8-00
220	మిరాజ్-చెంగల్పట్టు పాసింజరు	మిరాజ్	9-35	చెంగల్పట్టు సిటీ	10-25
224	హుబ్లీ-మైసూరు పాసింజరు మెయిల్	హుబ్లీ	9.30	మైసూరు	12-10
242	హుబ్లీ-షోలాపూరు పాసింజరు	హుబ్లీ	16.25	షోలాపూర్	6.35
110	తిరువేంద్రం-మద్రాసు పాసింజరు	తిరువేంద్రం సెంట్రల్	20-55	మద్రాసు ఎగ్మూరు	6.25

VII పరాసరి మరియు పెర్సనల్ కారేజి సర్వీసులు:

ఎ తూ క్రింది పరాసరి కారేజి సర్వీసులు ప్రవేశపెట్టబడినవి,

నెం. 71, 72, మద్రాసు—విశాఖపట్నం బ్యాసింజర్లతోను, నెం. 438, 441 గూడూరు - అరక్కోణం పాసింజర్లతోను, చేరిపుంట - విశాఖపట్నం మధ్య ఒక మూడవ తరగతి కోచి నడుచును.

బి. పరాసరి కారేజి సర్వీసులలో యితర మార్పులు:

(1) నెం 17, 18 మద్రాసు - ఢిల్లీ జనతా ఎక్స్ప్రెస్‌లతోను, నెం. 45, 46 హుబ్లీ - విజయవాడ - హైదరాబాద్ ఎక్స్ప్రెస్‌లతోను ఒక మూడవ తరగతి కోచి మద్రాసు సెంట్రల్ హైదరాబాద్‌ల మధ్య నడుచును ఇది వరకు నెం. 17, 18 మద్రాసు - ఢిల్లీ జనతా ఎక్స్ప్రెస్‌లు మరియు 836 బార్లా - హైదరాబాద్ పాసింజరు, మరియు 46 హైదరాబాద్ - హుబ్లీ ఎక్స్ప్రెస్‌ల వంట కూపు కోచికి బదులుగా పై యేర్పాటు చేయబడినది.

(11) నెం. 410, 8, వరకు బదులుగా గుంటూరునుండి మద్రాసు సెంట్రల్‌కు నెం. 408 గుంటూరు-రేపల్లె పాసింజరు, నెం. 8 హుబ్లీ-మద్రాసు మెయిలువంట ఒక మొదటి, రెండు, మూడు తరగతులు కలిసిన పరాసరి కోచి నడుచును

సి ఏర్ కండిషన్డ్ కోచి సర్వీసులో మార్పులు:

ప్రస్తుతం నెం 4, 5 మద్రాసు-హుబ్లీ మెయిలుబండ్లవంట జారము వరకు అయిదురూపాయలు నడుచు, కొంతభాగం ఏర్ కండిషన్-మరియు మొదటి తరగతి కలిసియున్న కోచి సర్వీసు కోచువారి సర్వీసుగా మార్చబడును (ఈ విషయం 1958 అక్టోబరు 1 వ తేదీనుండి అమలులోకి వచ్చే, టైంటేబిల్సులో యీ విషయము చేర్చుటకు వీలులేకపోయినది.)

VIII మధ్యస్థేషనులకు చెందిన యితర వివరములు, కాలములు:

ఇతర మెయిలు, ఎక్స్ప్రెస్, పాసింజరు రైళ్ళ వేళల మార్పులకు, మధ్య మార్గంలోని స్టేషనుల రైళ్ళ రాకపోకల వేళలకు, ఇతర వివరములకు, స్టేషనులలో ప్రదర్శించు టెంటేబిల్సుకు శేష స్టేషనులలో ప్రదర్శింపబడు టీటు టైంటేబిల్సును చూడగోరడమైనది

IX క్రొత్త వేళలను అందుకొనుట.

క్రొత్త వేళలను రాత్రి 80-9 58 అర్ధరాత్రి వేళలో శేష అటు తరువాత సాధ్యమైనంత త్వరలో అందుకొనును.

X ఇతర విషయములు:

మచిలీపట్నం—నర్సాపూరుపేట మధ్య నడుచు నెం. 1045 మరియు 1046 రైళ్ళు, మచిలీపట్నం—విజయవాడ పెక్సెస్‌మీద ఎక్స్ప్రెస్ రైళ్ళుగాను, విజయవాడ—నర్సాపూరుపేట పెక్సెస్‌లో పాసింజరు రైళ్లుగాను నడుచును.

2. మద్రాసురామ్ పభుత్వము కేటుదిగముగా తీర్మానించిన దినములలోను, ఆదివారములలోను నెం 647, మరియు 646 మద్రాస్ బీచ్—కంబర్ పరం వి పాసింజరు రైళ్లు నడుపవు

చీఫ్ అపరేటింగ్ సూపరింటెండెంటు,

భూటాన్‌నుంచి నెహ్రూ తిరుగు ప్రయాణం

మహారాజు ప్రభృతుల వీడ్కోలు

పూనా (భూటాన్), సెప్టెంబర్ 27: ప్రధాని శ్రీ నెహ్రూ, భూటాన్‌లో ఆయనకోసం జరుగుతున్న సంబరాలు ముగించుకొని, నేటి ఉదయం భారతదేశానికి బయలుదేరి వెళ్ళారు. భూటాన్ మహారాజు, పారోయాలోయ ప్రజలు, ప్రధానికి వీడ్కోలు యిచ్చారు

ప్రధాని పరివారం, ఆయన్ను రెండు గంటల సేపు ఎక్కడా ఆగకుండా ప్రయాణం చేసి, మధ్యాహ్నానికల్లా హోడీ జాంగ్‌కు చేరుకున్నారు ఈ ప్రయాణంలో వారు 7200 అడుగులనుంచి 1200 అడుగుల ఎత్తుకు అధిరోహించి, అక్కడినుండి క్రిందికిదిగారు. ఈరాత్రికి విరిక్కడ బసచేస్తున్నారు.

పట్నంలోని పురుషులు, స్త్రీలు, పిల్లలను విపులు వేసుకొని, శ్రీ నెహ్రూకు వీడ్కోలు చెప్పటానికి గుంపులు గుంపులుగా వచ్చారు. జాట్టును అంటకత్తెరవేయించుకోవటం, విరిదేశాచారము భూటాన్‌కు యిదివరలో విదేశీయులెవరూ వచ్చి ఉండనందువల్ల, శ్రీ నెహ్రూ ప్రభృతులకా, వీరికి ఆసక్తిని కలిగించింది. లోయలోనుంచి ఉపరితలానికి ఎక్కబోయేముందు, మహారాజు, మహారాణి, మంత్రులు తదితర ఉన్నతోద్యోగులు, శేషాచారాన్ని అనుసరించి పిల్లని పట్టువస్త్రాలను, శ్రీ నెహ్రూకు శ్రీమతి ఇందిరాగాంధీకి, యింకా యితరపరివారానికి బహూకరించారు, దీనికి ప్రతిగా శ్రీ నెహ్రూ ప్రభృతులు మహారాజు పరివారాన్ని సత్కరించారు భూటాన్ జాయింటు దళాలు, శ్రీ నెహ్రూకు సైనికాభివందనం చేశారు. బాణాలు, మేళతాళాలతో నృత్యంచేస్తూ, ఒక మైలుదూరం వరకు ప్రధాని పరివారాన్ని సాగనంపటానికి వచ్చారు. కాలబాలికలు, రోడుకు యిరువైపులా బారులుదీర్చి జయధ్వానాలుచేశారు.

భూటాన్ ప్రధాని శ్రీ జిగ్మేదోర్జీ, తదితర ఉన్నతాధికారులు, రెండు రోజులవరకు శ్రీ నెహ్రూను అనుసరించి ఉంటారు.

ఉరవకొండ తాలూకా కాంగ్రెస్ రాయబారం

ఉరవకొండనె, సెప్టెంబరు 24 అనంతపురం జిల్లా కలెక్టరు ఉరవకొండ తాలూకాలోని హెచ్చు పరిస్థితులను తెలుసుకోవుటకు 17 తేదీన పురవరాండ రహదారి బంగళాలో సమావేశం చేశారు. తాలూకా కాంగ్రెస్ తరపున కాసల సభ్యులు శ్రీ పందా జారాయణప్ప (బంగారుపాలెం) (శాసనసభ్యులు) శ్రీ యం సి. పరమేశులు (శాసనసభ్యులు) శ్రీ యం సి. పరమేశులు (శాసనసభ్యులు) కార్యదర్శి) శ్రీ పి సి సుబ్బప్ప (మండలి కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీదోంపల్లి వెంకటరమణప్ప (శాసనసభ్యులు) శ్రీ యస్. అంజనేయులు (శాసనసభ్యులు కార్యదర్శి) శ్రీ పెనకలపాటి సత్యనారప్ప, (శాసనసభ్యులు కార్యదర్శి) సభ్యులు రాయదుర్గం పరంగా వెళ్ళి శ్రీ జిల్లా కలెక్టరు తాలూకా హెచ్చు పరిస్థితి వివరములు తెలిసి అతుగ తర్యలను తీసుకోవలసినదిగా కోరుతూ వినతిపత్రం సమర్పించారు జిల్లా కలెక్టరు తాలూకాలో రోడు పనులు పెట్టుటకు ప్రభుత్వమునకు వ్రాసి త్వరలో పుత్తిన్యులు తెప్పిస్తామని తెలియజేశారు. ఉరవకొండ యందున్న చెన్నచెరువును చూశారు.

భారత సంస్థలకు జపాన్ ఋణాలు

వడ్డీకి ఆదాయపుపన్ను మినహాయింపు

న్యూఢిల్లీ, సెప్టెంబరు 27: టోక్యోలోని జపాన్ ఎగుమతి దిగుమతుల బ్యాంకు, భారతదేశంలోని పారిశ్రామిక సంస్థలకు మంజూరుచేసిన ఋణాలపై చెల్లించవలసిన వడ్డీని ఆదాయపు పన్నునుంచి మినహాయిస్తూ కేంద్రఆర్థికశాఖ వడ్డీకి ప్రకటనచేసింది

ఈ ఋణాల్లో ప్రతివానికీ, క్రొత్తగా ప్రభుత్వామోదం పొందవలసిన అవసరంకూడా లేదని యీ ప్రకటనలో ఉంది.

గోదావరి వరదబాధితులకు సహాయం

భద్రాచలం, సెప్టెంబరు 20: గోదావరి వరదవల్ల ఈ ప్రాంతంలో జరుగుతున్న నష్టాలు వారిసహాయార్థం తీసుకోవలసిన చర్యలనుగూర్చి జిల్లా కలెక్టరు శ్రీ బి ప్రకాశరెడ్డి వివిధశాఖల ఉద్యోగులతోను, స్థానిక ప్రముఖులతోను చర్చించారు.

ఈ పరిసరప్రాంతాలకు చెందిన పలువురు వరద బాధితులు కలెక్టరును కలుసుకుని వినతి పత్రాల ద్వారా తమ కష్టనష్టాలను విన్నవించుకున్నారు.

వరద ప్రమాదంలో కొట్టుకొనిపోయిన ప్రతి గుడిసెకు రు 80 చొప్పున బాధితులకు మంజూరు చెయ్యవలసిందనీ కలెక్టరు జిల్లా కలెక్టరును అడిగారు

ప్రతి కుటుంబానికి నిత్యావసరాలు కొనుక్కొనుటకు నగదు, కనీసం ఒక నెలకు సరిపడే బియ్యం గింజలు తెప్పుకోగలిగేందుకు సత్వర చర్యలు తీసుకోవలసిందని గ్రామాధికారులు సంఘకార్యదర్శి శ్రీ బి పి వరదారావును కోరారు. వివిధ కేంద్రాలలో రైతులకు కావలసిన విత్తనాలను సిద్ధంగా ఉంచాలనీ, వ్యవసాయ ఋణాలను త్వరగా మంజూరు చెయ్యవలసిందనీ ప్రత్యేక జిల్లా వ్యవసాయశాఖాధికారికి తెలిపారు.

